

## సమ్మాన గ్రహీత పరిచయం

| | | |
|---|---|---|
| పేరు | : | శ్రీ ఉ.వే. ఒరగడం కిళాంబి లక్ష్మి నరసింహన్ |
| జన్మతిథి | : | 8.11.1963 |
| తల్లితండ్రులు | : | శ్రీ కిళాంబి చెల్లపల్లి కృష్ణమాచారియర్ |
| విద్యాభ్యాసం | : | నాలాయిర దివ్యప్రబంధం, దేశిక ప్రబంధం, దేశికస్తోత్రం. కృష్ణయజుర్వేదం, సంస్కృతం కావ్య నాటకాంతం మొదలగునవి - వేద, దివ్య ప్రబంధ శాస్త్రకళాశాల మధురాంతకంలో పాంచరాత్ర ఆగమం. |
| బిరుదులు, అవార్డులు | : | వేద దివ్యప్రబంధరత్నం, వేదరత్నం, దివ్యప్రబంధ రత్నం, సోలారువి, ఉభయ వేదప్రవర్తక వేద దివ్యప్రబంధ ఆగమ గానవారిధి, వేద ఆగమ తిలక, వాక్ వరిషి, రామాయణ తిలకమ్. |

మరిన్ని వివరాలు ఆరోజు తెలుసుకుందాం !

## శ్రీ సీతారామ చంద్ర స్వామికి సహస్ర కలశాభిషేకము 30-10-2022



వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే ।
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షాత్ రామాయణాత్మనా ॥

జైశ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకులు
శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి

# తిరునక్షత్ర మహోత్సవము

మరియు

## 31వ జీయర్ పురస్కార ప్రదానము 26-10-2022

**తేది:**
26.10.2022 నుండి
30.10.2022 వరకు



**వేదిక:**
జీయర్ గురుకులం
అల్లంపల్లి
నిర్మల్ జిల్లా, తెలంగాణ

పుణ్యాంభోజ వికాసాయ పాప ధ్వాంత క్షయాయ చ ।
శ్రీమాన్ ఆవిరభూద్భూమౌ రామానుజ దివాకరః ॥

**దుర్ముఖ్యబ్దే తౌళి శుక్ల ప్రథమే స్వాతిభే శుభే ।**
**ప్రాదుర్భూతం గురుం వందే శ్రీమన్నారాయణం మునిమ్ ॥**

భూమి సస్యశ్యామలం కావాలంటే మంచి వానలు కావాలి. వానలు రావాలంటే దట్టమైన నల్లని మేఘాలు రావాలి. ఏమీ దాచుకోకుండా అంతా ఇచ్చేసి, ఏమీ ఇవ్వలేకపోయానే అని వెల వెలబోతుంది మేఘం. అలానే సత్కార్యాలతో జ్ఞానాన్నిస్తూ, లోకాన్ని ఉద్ధరించే మహనీయులు మేఘ సదృశులు. మేఘమిచ్చే నీరు పంటలకి ఆధారం. ఆచార్యులు ఇచ్చే జ్ఞాననీరము మన ఉనికికి ఆధారం. “కారేయ్ కరుణ ఇరామానుశ !” అంటూ పరమదయ కలిగిన మేఘముగ మన భగవద్రామానుజుల వారిని కీర్తించారు.

ఆ పరంపరలో సాగే ఆచార్య మేఘాలు ఈ లోకాన్ని అప్పటి నుండి తరింపచేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం మనల్ని అనుగ్రహించే ఆచార్య మేఘం యావత్ ప్రపంచసంపూజ్యచరణులు, అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు.

“దినాన్తే నిహితం తేజః సవిత్రేవ హుతాశనః”, అన్నట్లు శ్రీశ్రీశ్రీ పెద్దస్వామివారి ఆధ్యాత్మిక బలాన్ని, పరిపూర్ణానుగ్రహాన్ని స్వాయత్తపరుచుకుని అవతరించి, వారి ఆశయాలను **“మాధవ సేవగా సర్వప్రాణి సేవ”, “స్వీయ ఆరాధన సర్వ ఆదరణ”** అనే సూత్రాలతో సాకారం చేస్తున్నారు మన చిన్నజీయర్ స్వామివారు. ఆధ్యాత్మిక భూమి ఆధారంగా సామాజిక సేవలను ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయులు మన శ్రీస్వామివారు.

శ్రీరామానుజుల సమతామూర్తి స్ఫూర్తి కేంద్ర నిర్మాణ దృష్ట్యా శ్రీస్వామివారి తిరునక్షత్రోత్సవం మన శ్రీరామనగరంలోనే గతంలో నిర్వహించుకున్నాము. ఈ సంవత్సరం తమ తమ ప్రాంతాలలో ఆచార్యుల తిరునక్షత్రోత్సవం జరపాలని భక్తులు కోరారు. ఈ సంవత్సరం ఆదిలాబాద్ అడవులలో గిరిపుత్రులు, ఆదివాసీయుల నడుమ అల్లంపల్లి గ్రామం, జీయర్ గురుకులంలో మన చిన్నారులతో గడపాలని శ్రీస్వామివారు నిర్ణయించారు.

ఆనాడు రామానుజులకు రెండు మార్లు అరణ్యంలో సేవలందించిన గిరిజనులకు ఈనాడు గురుకుల స్థాపనతో సంస్కారవంతులను చేయడమే కాకుండా వారి జీవితాలలో మంచి వెలుగులు అందించే సంకల్పమేమో! ఆచార్యులు దీపావళి పండుగను అక్కడ జరుపుకుంటున్నారు. వీళ్ళందరూ ఎంత ధన్యులో కదా!.

మనందరం కూడా ఈ వేడుకలలో పాల్గొని ఆ జ్ఞానదీప ఆవళులను ఆస్వాదిస్తూ మన జీయర్ గురుకుల చిన్నారులను ప్రోత్సహిద్దాము.

శ్రీశ్రీశ్రీ పెద్దస్వామివారి దివ్యస్మృతిగా ప్రతి తిరునక్షత్రానికి **“జీయర్ అవార్డు”** ఇచ్చి ఒక వేద విద్వాంసుని సత్కరించటం ఈ కార్యక్రమానికి తలమానికం. 1994 సం॥ నుండి ఇప్పటి వరకు 26 మంది మహా విద్వాంసులు ఈ సత్కారాన్ని అందుకున్నారు. ఈ సంవత్సరం తిరునక్షత్ర సందర్భంగా **బ్రహ్మశ్రీ ఉ.వే. కిళాంబి లక్ష్మీ నరసింహన్ గారికి** జీయర్ అవార్డును సమర్పించుకుంటున్నాము.

| | | |
|---|---|---|
| 1. | బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రి - రాజమండ్రి | 1994 |
| 2. | శ్రీ ఉ.వే.ప్ర. అగ్నిహోత్రం రామానుజ తాతాచార్యస్వామి, కుంభకోణం | 1995 |
| 3. | శ్రీ ఉ.వే.ప్ర. నావల్పాక్కం దేవనాథ తాతాచార్యస్వామి - చెన్నై | 1996 |
| 4. | బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి అవధాని - ద్వారకా తిరుమల | 1997 |
| 5. | బ్రహ్మశ్రీ శ్రీరామచంద్రత్ర్యంబకజోషి - నాసిక్ | 1998 |
| 6. | శ్రీ ఉ.వే. ప్ర. ఏ.యస్. వేంకటనాథన్ స్వామి - మైసూర్ | 1999 |
| 7. | బ్రహ్మశ్రీ శ్రీరామమూర్తి అవధాని - తిరుపతి | 2000 |
| 8. | శ్రీ ఉ.వే. ప్ర. కృష్ణ రామానుజ తాతాచార్యస్వామి. మైసూర్ | 2001 |
| 9. | బ్రహ్మశ్రీ కే. చంద్రశేఖర ఘనపాఠి - తిరుపతి | 2002 |
| 10. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠి - ఇరగవరం | 2003 |
| 11. | బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధర శర్మ ఘనపాఠి - కపిలేశ్వరపురం | 2004 |
| 12. | బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర ఘనపాఠి - విజయవాడ | 2005 |
| 13. | బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి ఘనపాఠి - సికింద్రాబాద్ | 2006 |
| 14. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వేంకటనారాయణ ఘనపాఠి - విజయవాడ | 2007 |
| 15. | బ్రహ్మశ్రీ పరమేశ్వర దీక్షితర్ - చిదంబరమ్ | 2008 |
| 16. | బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి - రాజమహేంద్రి | 2009 |
| 17. | బ్రహ్మశ్రీ డా. ఆర్. కృష్ణమూర్తి శాస్త్రి - చెన్నై | 2010 |
| 18. | శ్రీమాన్ డా. పి. రామానుజన్ స్వామి - బెంగుళూరు | 2011 |
| 19. | శ్రీ ఉ.వే. కొడిచర్ల పాండురంగాచార్యస్వామి - హైదరాబాద్ | 2012 |
| 20. | ‘ఋగ్వేదరత్నం’ ఉ.వే.శ్రీమాన్ కో. కాలమేఘ అయ్యంగార్‌స్వామి-తిరుమోగూర్ | |
| 21. | బ్రహ్మశ్రీ ఆర్. వేంకటరామన్ - హైదరాబాద్ | 2014 |
| 22. | బ్రహ్మశ్రీ యస్. గురునాథ ఘనపాఠి - చెన్నై | 2015 |
| 23. | శ్రీమాన్ ఉ.వే.ప్ర. సందుగుల రాఘవాచార్య సలక్షణఘనపాఠి - హైదరాబాద్ | |
| 24. | బ్రహ్మశ్రీ విజయరాఘవశాస్త్రి ఘనపాఠి - తమిళనాడు | 2017 |
| 25. | బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్రమూర్తి ఘనపాఠి - రాజమహేంద్రి | 2018 |
| 26. | బ్రహ్మశ్రీ మద్దులపల్లి సూర్యనారాయణ ఘనపాఠి - తిరుపతి | 2019 |
| 27. | శ్రీ ఉ.వే.ప్ర. కరి పురుషోత్తమాచార్యులు ఘనపాఠి - తిరుపతి | |
| 28. | బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజులు - హైదరాబాద్ | 2020 |
| 29. | బ్రహ్మశ్రీ చింతపల్లి ఆంజనేయ ఘనపాఠి - విజయవాడ | 2020 |
| 30. | బ్రహ్మశ్రీ గోపాల ప్రసాద శర్మ - వారణాసి | 2021 |

## కార్యక్రమ వివరాలు

**26.10.2022** ఉదయం 11.00 గం॥లకు తీర్థగోష్ఠి,
మధ్యాహ్నం 2 గంటలకు పరమహంసపరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి తిరునక్షత్ర ప్రయుక్త “జీయర్” పురస్కార ప్రదానోత్సవము. సాయంత్రం 5 గం.లకు ఆలయ మర్యాదలు

**27.10.2022 నుండి 29.10.2022 వరకు**

ప్రతిరోజు ఉదయం 8.30 ని.లకు తీర్థగోష్ఠి, ఉదయం 10 గంటలకు ప్రవచనములు
మధ్యాహ్నం 12 గంటలకు తదీయారాధన, మధ్యాహ్నం 1.30 గంటలకు జీయర్ గురుకుల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు

### విశేష కార్యక్రమములు

29.10.22 సాయంత్రం 5గంటల నుండి సహస్రకలశాభిషేకానికి అంగముగా అంకురారోపణ, కలశ ఆసాదన.

30.10.22 ఉదయం 9 గంటలకు శ్రీశ్రీశ్రీ స్వామివారి ఆరాధ్యదైవం శ్రీరామచంద్రునికి ఏకోత్తర సహస్రకలశాభిషేకం.

మరిన్ని వివరములకు
శ్రీమాన్ ఎస్. ప్రభాకర రావు, 8688912732, 8309243745